నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం జనవరి 13, 2025 www.navatelangana.com

ఎస్జీటీలు ఏకమైతేనే ఎమ్మెల్సీ ఓటు హక్కు సాధిస్తారు

• ఎమ్మెల్యే రమణా రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

ఎస్జీటీ ఉపాధ్యాయులు ఏకమైతేనే ఎమ్మెల్సీ ఓటు హక్కు సాధిస్తారని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి అన్నారు. ఆదివారం ఎస్‌జీటీయు క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లా డారు. ఎలాంటి సమస్యలున్నా ఐక్యతతోనే సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్జిటి ఉపాధ్యాయసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమశెట్టి రాములు, పుల్లూరు స్వామి, స్వరూప, సంధ్యారాణి, భాస్కర్, అంజన్ ప్రసాద్, బాబయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్జీటీల క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

యువతకు స్ఫూర్తి ప్రదాత

నవతెలంగాణ-కంఠేశ్వర్

యువతకు స్ఫూర్తి ప్రదాత దేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తంగా చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిజామాబాద్ గాజులపేట్ లో వివేకానంద విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా, మేయర్ నీతూ కిరణ్, జెడ్పీ మాజీ ఛైర్మన్ విఠల్ రావు, బీఆర్ఎస్ బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి అయేషా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీ డిక్లరేషన్ అమలెన్నడు..?

• బడ్జెట్‌లో రూ.7 వేల కోట్లు కేటాయిస్తే.. హామీల అమలేది : ఎమ్మెల్సీ కవిత ప్రశ్నలు



మాట్లాడుతున్న కవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్

గద్దెనెక్కేందుకే రేవంత్ సర్కారు అమలుకు నోచని హామీలను ఇచ్చింద. ప్రధానంగా మైనార్టీలకు ఎన్నికల వేళ ఇస్తామని హామీలలో ప్రధానమైన మైనార్టీ డిక్లరేషన్ (చెవేళ్ళ) వెంటనే అమలు చేయాలి. మైనార్టీల కోసమని బడ్జెట్‌లో రూ.7 వేల కోట్లు పెట్టామని చెబుతున్న రేవంత్ సర్కార్.. మైనార్టీలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని' ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మైనార్టీ యువతీలకు స్కూటిలతో పాటు షాదీ ముబారక్ పథకం కింద తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి ఏడాది గడిచిందని ఇప్పటికి అమలుకు నోచుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో వందల గురుకులాలను కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిందని అందులో మైనార్టీ విద్యార్థుల కోసం టిమ్రీస్ ను నెలకొల్పామని ఇప్పుడు అక్కడ నెలకొన్న పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి వాటి పరిస్థితులపై సమీక్షించాలని కోరారు. నిజామాబాద్ అర్బన్ నుంచి ఎమ్మెల్యేగా షబ్బీర్ ఆలీ పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ఇంచా ర్జిగా కొనసా గుతున్నా ఇక్కడ ప్రజలకు ఒరిగిం దేమి లేద న్నారు. హైదరాబాద్ తర్వాత అత్యధికంగా మైనా ర్టీలున్న నిజామా బాద్ అర్బన్‌కు షబ్బీర్ అలీ అదనంగా రూపాయి ఇప్పించలేద న్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కవిత కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్త, బాజిరెడ్డి గోవర్ధన్, బోధన్ ఇంచార్జి అయేషాఫాతిమా, నగర మేయర్ నీతూ కిరణ్, మాజీ జడ్పీ చైర్మన్ విఠల్ రావు, నగర బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్ షెహజాజ్, మాజీ జడ్పీటీసీ జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహం వెన్నంటే ప్రమాదం

• పతంగులు ఎగురవేసే క్రమంలో జాగ్రత్తలు తప్పనిసరి
• పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

సంక్రాంతి పండగ అంటేనే చిన్నాపెద్ద ఉత్సాహం చూపే పర్వదినం. పిండి వంటలు, యాట కూరతో ఉత్సాహంగా నిర్వహించుకుంటారు. చిన్నాపెద్ద తేడా లేకుండా పతంగులు ఎగురవేయడంతో ఉత్సాహంగా పాల్గొంటారు. అయితే పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేకంగా కేర్ తీసుకోవాలని.. వారిని ఓ కంట కనిపెడుతూ ఉండాలని పలువురు సూచిస్తున్నారు. పతంగులు ఎగురవేసేందుకు చూపే ఉత్సాహం.. ప్రమాదాల బారినపడకుండా జాగ్రత్త పడాల్సి ఉంటుంది.

ఏటా సంక్రాంతి పండగ సందర్భంగా ఎగురవేసే గాలి పటాల కారణంగా ఎక్కడో ఓ చోట విషాద ఘటనలు జరుగుతున్నాయి. పండగ ఆహ్లాదకర వాతావరణంలో అందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాల్సి ఉండగా.. తెలిసి తెలియని వయస్సులో చిన్న పిల్లలు ప్రమాదాల బారిన పడుతున్నారు.

అప్రమత్తత అవసరం

మైదాన ప్రాంతాలు లేకపోవడంతో బహుళ అంతస్తుల భవనం పైకప్పుల నుంచి పతంగులు ఎగురవేస్తారు. పిట్ట గోడలు లేని పైకప్పుల అంచుల వద్ద పతంగులు ఎగురవేసే క్రమంలో అపాయాలు పొంచి ఉంటాయి. గాలి పటాలు విద్యుత్ స్తంభాలు, లైన్లపై, సెల్ ఫోన్ టవర్లపై పడిన సందర్భాల్లో వాటిని దక్కించుకునే ప్రయత్నంలో విద్యుత్ఘాతానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి. దీనికి తోడుగా గాలిలో ఎగురుతున్న పతంగిని చూస్తూ భవనం పైన కాలు జారిపడే అవకాశాలు ఉన్నాయి. పతంగిని ఎగురవేసేందుకు వినియోగించే నిషేధిత దారం ప్రమాదకరంగా మారుతోంది. ఎగురవేసే వారి చేతి వేళ్ళు తెగుతుంటాయి. పైగా రహదారులపై వెళుతున్న వారి మెడకు బిగుసుకపోయే గొంతువద్ద గాయలయ్యే అవకాశాలు ఉన్నాయి. కావున పండగ సమయంలో పతంగులు ఎగురవేసే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు.



చైనా మాంజాలు విక్రయిస్తే చర్యలు

నవతెలంగాణ-భిక్కనూర్

చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దీపిక హెచ్చరించారు. ఆదివారం భిక్కనూరు పట్టణ కేంద్రంలో గాలిపటాలను, మాంజాలను విక్రయిస్తున్న దుకాణాలను తనిఖీ చేశారు. మాంజల విషయంలో దుకాణ యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రమాదాలకు గురి చేసే మాంజాలను విక్రయించరాదని సూచించారు. ప్రమాదకరమైన మాంజాలతో గాలిపటాలను ఎగురవేస్తే గాలిపటాలను ఎగురవేస్తున్న వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ తనిఖీలలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పద్మారావు, వ్యాపారస్తులు, తదితరులు ఉన్నారు.



టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ



భిక్కనూర్ టోల్‌ప్లాజా వద్ద బారులు తీరిన వాహనాలు

నవతెలంగాణ-భిక్కనూర్

సంక్రాంతి సందర్భంగా సెలవులు రావడంతో హైదారబాద్ నుంచి కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాలకు సొంత వాహనాల్లో వెళ్తున్న వారితో ఆదివారం సాయంత్రం టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ నెలకొంది. ప్లాజా వద్ద అన్ని బూత్‌లు వాహనాలతో కిక్కిరిసి పోయాయి. భారీ ఎత్తున వాహనాలు రాకపోకల కారణంగా కిలోమీటర్ పైగా వాహనాలు నిలిచిపోయాయి. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు టోల్ ప్లాజా వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఏటీఎంలో ముసుగు దొంగలు

• రూ.17 లక్షలు చోరీ..
• ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పీ చైతన్యరెడ్డి



సీసీ కెమెరాకు స్ప్రే చేస్తున్న దుండగుడు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఎదురుగా గల ఎస్‌బీఐ ఏటీఎంలో ముసుగు దొంగలు హల్ చల్ చేసి నగదు ఎత్తుకెళ్లారు. ఏకంగా రూ.17 లక్షలు చోరీకి గురైనట్టు సమాచారం. ఎస్సై రాజు కథనం మేరకు శనివారం రాత్రి ఎస్‌బీఐ ఏటీఎంలో చొరబడిన దుండగులు.. గ్యాస్ కట్టర్ సహాయంతో ఏటీఎం ధ్వంసం చేసి సుమారుగా 17 లక్షల రూపాయలను దొంగిలించినట్లు తెలిపారు. సీసీ కెమెరాలపై స్ప్రే చేసి వారి ఆనవాళ్ళ గుర్తు తెలియకుండా జాగ్రత్త పడ్డారని వివరించారు. దొంగతనానికి పాల్పడినవారు అంతర్రాష్ట్ర ముఠా దొంగలుగా అనుమానం వ్యక్తం చేశారు. వారిని పట్టుకుని అరెస్టు చేసే వరకు తమ సిబ్బందితో దర్యాప్తు చేస్తామని ఆయన తెలిపారు. కాగా జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్యరెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో డిఎస్‌పి సత్యనారాయణ గౌడ్, రూరల్ సీఐ రాజశేఖర్, నిజాం సాగర్ ఎస్సై శివకుమార్, బీర్కూర్ ఎస్సై లావణ్య, ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏడాది గడిచినా హామీలు అమలు కాలేవు

• విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు

నవతెలంగాణ-కామారెడ్డి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అధికారం చేపట్టి సంవత్సరం గడిచినా అమలు చేయడం లేదని ఇప్పటికైనా వాటిని అమలు చేయాలని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్పదుర్గాప్రసాద్ అన్నారు. దివ్యాంగులు తమ వాహనాలపై హైదరాబాద్ చేరుకొని దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టడం కోసం తమ వంతుగా ప్రధాన ప్రతిపక్షం బి ఆర్ ఎస్ సీనియర్ నేత మాజీ మంత్రి ఎంఎల్‌ఏ నిరంజన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సంవత్సర కాలం పూర్తి అయినా.. హామీలను నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు. 6000/- పెన్షన్, ఉచిత రావాణా సౌకర్యం, బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ, ఉన్నత విద్య ఉద్యోగాల రిజర్వేషన్లు, 2016 దివ్యాంగుల చట్టం పూర్తిస్థాయిలో అమలు, ఏబీసీ ఎన్నికల మేనిఫెస్టోలో పంచాయతీ ఎన్నికల్లో దివ్యాంగుల రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పుర్ర బాల్ రెడ్డి, సబ్ కమిటీ చైర్మన్ పంగ ఈశ్వర్, వైస్ చైర్మన్ నితీష్ రెడ్డి పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజ నిర్మాణమే

ఆరెట్టి నారాయణ ఆశయం

• సంస్మరణ సభలో వక్తలు

నవతెలంగాణ-కంఠేశ్వర్



ఆరెట్టి నారాయణకు జోహార్లు అర్పిస్తున్న నాయకులు

అసమానతలు లేని సమాజ నిర్మాణమే ఆరెట్టి నారాయణ ఆశయం అని పలువురు వక్తలు అన్నారు. ప్రముఖ సాహితీవేత్త, ప్రజాకవి ఆరెట్టి నారాయణ 13వ సంస్మరణ సభను నగరంలోని నాందేవ్‌వాడలో గల మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో తెలంగాణ ప్రజా సంస్కృతిక వేదిక , ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆరెట్టి నారాయణ చిత్రపటానికి వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. ఆరెట్టి నారాయణ కవిగా, కళాకారుడిగా, సాహితివేత్తగా, సిద్ధాంత అవగాహనతో అసమాన తలు లేని సమ సమాజ నిర్మాణం ధ్యేయంగా చివరి వరకు ప్రయత్నించారని అన్నారు.

ప్రముఖ కవి బిఎన్‌బి, ఆరట్టి రోహిణి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో అనేక మంది ప్రజా కవులను, సాహితివేత్తలను తయారుచేసి ప్రజలను చైతన్య పరచటంలో ఆరెట్టి నారాయణ విశేష కృషి చేశారని తెలిపారు.

ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సిర్పలింగం మాట్లా డుతూ.. నారాయణ జీవితం ఒక తెరిచిన పుస్తకం లాగా ఉంది అని, మార్క్సిజం సిద్ధాంతం కోసం విశేష కృషి చేశారని తెలిపారు. అనేక సమస్యల పట్ల ప్రజలకు అవగా హన కల్పించడానికి సరళమైన భాషలో విషయాన్ని తెలిపే వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రామ్మోహన్‌రావు, సీఐటీ యూ నాయకులు కటారి రాములు, నల్వాల నరసయ్య కృష్ణ మహిళా సంఘం నాయకులు లావణ్య, అనసూయమ్మ కళాకారులు సుదర్శన్, నర్సారెడ్డి, చంద్రశేఖర్, రవి, గాయకు రాలు విజయ, స్వయం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతల సేవలు ఆదర్శం



రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేత

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు దేశానికి ఆదర్శమని ఇంతమంది రక్తదాతలు ఉండడం కామారెడ్డికే గర్వకారణం అని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహం 18వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని 17 సంవత్సరాల నుండి 25 యూనిట్ల రక్తాన్ని, తలసేమియా చిన్నారుల కోసం 4500 ల యూనిట్ల రక్తాన్ని,కరోనా వ్యాధి సమయంలో 100 యూనిట్ల ప్లాస్మాను,250 కి పైగా రక్తదాన శిబిరాలను,ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల చైర్మన్ జైపాల్ రెడ్డి, శ్లోక పాఠశాల కరస్పాండెంట్ జాలిగామ శ్రీకాంత్,కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు డాక్టర్ వేదప్రకాష్,గంప ప్రసాద్, జమీల్ హైమద్,ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణ,సాయి,అంజల్ రెడ్డి,సుధాకర్,నరేందర్ గౌడ్, రోశయ్య లు తదితరులు పాల్గొన్నారు.

మందుబిల్లలపై ప్రకృతి అందాలు

నవతెలంగాణ-పిట్లం



సాయిస్మరణ ఆర్ట్

మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యనభ్యసిస్తున్న సాయిస్మరణ బాలిక విద్య తోపాటు కాళీ సమయాలలో ప్రకృతి బొమ్మలను వేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటుంది. మండలంలోని తిమ్మానగర్ గ్రామానికి చెందిన నల్లల వినయ్ కుమార్ సరిత దేవి దంపతుల కూతురు సాయిస్మరణ విద్యతోపాటు ప్రకృతి బొమ్మల పెయింటింగ్‌పై మక్కువతో ఉపాధ్యాయనిల సహకరంతో టాబ్లెట్స్ (మందు గోలీలపై) ప్రకృతి అందమైన బొమ్మలను వేసి పలువురిని ఆశ్చర్యపరిచారు. తమకు ప్రకృతి బొమ్మల తయారీలో తోడ్పాటునందించిన పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అపూర్వ సమ్మేళనం

• ఒక్కచోట కలిసి నాటి స్మృతులను పంచుకున్న రాధకృష్ణ విద్యాలయం 2005-06 బ్యాచ్ పూర్వవిద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నగరంలోని రాధకృష్ణ విద్యాలయం 2005-06 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రోటరీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. 19 సంవత్సరాల తర్వాత ఒక్క చోట చేరిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్నతనంలో ఆడి పాడిన క్షణాలను, అల్లరి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని రోజంతా ఆనందంగా గడిపారు. మొదట పరిచయ కార్యక్రమం నిర్వహించు కున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు సమత, లక్ష్మిదేవి, సునీత, రాజు, రాజేశ్వర్, హైమావతి, సిద్దిరాములు, శివప్రసాద్‌ను సన్మానించారు. కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన విద్యార్థులు రోజంతా ఆహ్లాదకరంగా గడిపారు.



విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

తల్లిదండ్రుల కష్టం ముందు

పోటీ పరీక్షలు పెద్ద కష్టం కావు

• జిల్లా కేంద్ర గ్రంథాలయానికి
• రూ.2 లక్షల విలువ చేస్తే పుస్తకాలు, వస్తువుల వితరణ



స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తల్లిదండ్రుల కష్టం ముందు.. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవడం, ఉద్యోగం సాధించడం పెద్ద కష్టమేమీ కావని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా 2009 బ్యాచ్ ఎస్ఐలు అన్నారు. నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 'కన్న ఊరు వెల్ఫేర్ సొసైటీ' ఆధ్వర్యంలో గ్రంథాలయానికి 2 లక్షల విలువచేసే పుస్తకాలు, కుర్చీలు, రైటింగ్ ప్యాడ్లు, ఫ్రిజ్జులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి సమక్షంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో ఉమ్మడి జిల్లా 2009 బ్యాచ్‌కు చెందిన ఎస్ఐలు వారందరూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారిని, వారికి స్ఫూర్తినిచ్చే విధంగా పలు సలహాలు సూచనలు ఇచ్చి పోటీ పరిక్షలకు సిద్దం కావాలని అన్నారు. లైబ్రరీ ప్రత్యేకతను పుస్తకాల ప్రాముఖ్యతను వివరించారు.

ఆదివాసీ నాయక్‌పోడ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక



మాట్లాడుతున్న నాయక్‌పోడ్ నాయకులు

నవతెలంగాణ-గాంధారి

ఆదివాసీ నాయక్‌పోడ్ జిల్లా సర్వ సభ్య సమావేశం గాంధారి మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మెట్టు పెంటయ్య, ప్రధాన కార్యదర్శిగా పుట్ట వెంకటి, కోశాధికారిగా టిక్కటి సాయిలు, ఉపాధ్యక్షునిగా కంది సాయిలు, సాంస్కృతిక కార్యదర్శిగా పుట్ట బాలరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చెన్నాపూర్ మాజీ సర్పంచ్ కాశీరాం జిల్లాలోని వివిధ గ్రామాల ఆదివాసీ నాయక్ పోడు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ ఎస్సై సుధాకర్ ను ఆదివారం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు అందరూ సహకరించాలన్నారు. సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు నెల్లూరి గంగారాం, జిల్లా నాయకులు ద్యమని భూపతి మాదిగ, బాలయ్య, లేగ్గేల రాజు, మాసాని సాయిలు, సంజీవులు పాల్గొన్నారు.



ఎస్ఐని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
2
సోమవారం | జనవరి 13, 2025 | www.navatelangana.com

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మోపాల్

తెలంగాణ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ప్రవేశాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ విద్యార్థుల దరఖాస్తులు స్వీకరించనున్నట్టు కంజర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ జి.విజయ లలిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 –25 విద్యా సంవత్సరంలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఐదవ తరగతికి అర్హులని తెలిపారు. 5వ తరగతి కామన్ ఎంట్రెన్స్ ద్వారా ప్రవేశాలు తీసుకోబడుతుందని సూచించారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు కూడా దరఖాస్తులు తీసుకోబడుతుందని పేర్కొన్నారు. దరఖాస్తుల చివరి తేదీ 1 ఫిబ్రవరి 2025 వరకు ఉందని దరఖాస్తు చేసుకునే సమయంలో దరఖాస్తుతో పాటు కులం, ఆదాయం, ఆధార్, ధ్రువీకరణ పత్రాలతో పాటు ఫోటో రూ.100 ఆన్‌లైన్‌లో ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

యూనిక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్



ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హైదరాబాద్‌లో ఆదివారం పర్యటించారు. ఆయన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. భాగ్యనగరంలో మాజీ మహారాష్ట్ర, తమిళనాడు గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్‌రావు యూనిక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రూ.20వేలు విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న బిజెపి నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీలక్ష్మి నరసింహ స్వామి మందిర నిర్మాణానికి తన వంతుగా బీజేపీ జిల్లా నాయకులు కందగట్ల రామచందర్ (అన్న సేట్), రూ.20వేలు విరాళం ఆదివారం అందజేశారు.కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్,నాయని లక్ష్మణ్ గౌడ్, దేవేందర్ సింగ్, కుర్నాపల్లి గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

26న వృద్దులకు ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలం ఖాజాపూర్ గ్రామంలో ఈ నెల 26న ఖాజాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 60 సంవత్సరాలు పైబడిన వృద్దుల సౌకర్యార్థం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్త పరీక్షలు చేస్తారని కనుక ఎలాంటి ఆహారం తీసుకోకుండా రావాలని సూచించారు. ఈ వైద్య శిబిరం ఉదయం 6.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు స్థానిక పాఠశాలలో శిబిరం నిర్వహిస్తామని తెలిపారు.

గౌడ్స్‌కాలనీలో ముగ్గులపోటీలు



ముగ్గులను పరిశీలిస్తున్న పలువురు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బోధన్ రాకాసిపేట్‌లోని గౌడ్స్ కాలనీలో గౌడ్స్ కాలనీ సభ్యులు, బజరంగ్ గణేష్ మండలి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ తాజా మాజీ గవర్నర్ లయన్ వేమూరి లక్ష్మి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 48 మంది ముగ్గులపోటీల్లో పాల్గొన్నట్టు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, పాల్గొన్నవారికి కూడా బహుమతులు అందజేసినట్టు తెలిపారు. వేమూరి లక్ష్మి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. గౌడ్స్ కాలనీ కాకుండా చుట్టుపక్కల కాలనీ వాసులు సుమారు 200మంది పాల్గొన్నారని కాలనీ వాసులు తెలిపారు. కార్యక్రమంలో గణేష్ మండలి ఉత్సవ కమిటీ సభ్యులు, గౌడ్స్ కాలనీ కమిటీసభ్యులు శ్యాంసుందర్, రాజేశ్వర్, తులసి, ప్రశాంత్, శ్రీనివాస్ గౌడ్, యేశాల గంగాధర్, రాజు, బర్ల పద్మ, నాగన్న, చంద్ర కిరణ్, మారుతి, గంగాధర్, పాండు గంగాధర్ పటేల్, రేణుక సునీత, సావిత్రి, లక్ష్మి, అనిత తదితరులు పాల్గొన్నారని యేషాల గంగాధర్ తెలిపారు.

తొగర్ల సురేష్‌కు పురస్కారం



పురస్కారం అందుకుంటున్న సురేష్

నవతెలంగాణ-ముప్కాల్

రవిశ్రీ యూనిక్ హైదరాబాద్‌లోని "తెలుగు సారస్వత పరిషత్" ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ప్రీమియం పురస్కారాల్లో వివిధ రంగాల్లో సేవలు అందించినందుకుగాను ప్రముఖ కవి, రచయిత అయిన తొగర్ల సురేష్ (ఏఎస్సై ముప్కాల్) అత్యుత్తమ పురస్కారంను అందుకున్నారు. శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో పురస్కారం పొందారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైకోర్టు జడ్జి చంద్రకుమార్, జబర్దస్త్ నటులు శేషు, వర్ధమాన నటులు రవి కుమార్, సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు..

ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మోర్తాడ్

మోర్తాడ్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షునిగా యమ్మాజీ భూమా గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షునిగా బి. సాయన్న, సెక్రటరీగా ఎండి సాదిక్, జాయింట్ సెక్రెటరీగా కె. రవి, క్యాషియర్‌గా విజయకుమార్, అడ్వైజర్లుగా ఎన్. చంద్రశేఖర్, గట్ల సురేష్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా జె.సురేష్ ఎన్నికయ్యారు.

పెద్దవాగులో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మోర్తాడ్



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

మండలం పాలెం పెద్దవాక గ్రామంలో మల్లూరి రాజన్న 49 మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై విక్రం ఆదివారం తెలిపారు. గత నాలుగు రోజుల క్రితం నుండి కనిపించని రాజన్న ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెంది ఉండవచ్చు అని తెలిపారు. మృతుడి చెల్లెలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జీజీహెచ్ ఘటనలపై ప్రభుత్వం స్పందించాలి

- కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలి
- కార్యాలయాన్ని పుట్టినరోజు వేదికగా మార్చుకోవడమా..?
- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కమ్మర్‌పల్లి



నిజామాబాద్‌సిటీ : మాట్లాడుతున్న నాయకులు

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తరచూ జరుగుతున్న వివాదాస్పద ఘటనలపై ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డిమాండ్ చేసింది. ఆదివారం నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్ఆర్ భవన్ కోటగల్లిలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ.. జీజీహెచ్‌లో తరచూ వివాదాస్పద ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం నుండి, జిల్లా అధికారుల నుండి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. శుక్రవారం రెంజల్ మండలం కల్యాపూర్ గ్రామానికి చెందిన మహిళ తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రికి వస్తే, చేర్పించుకోవడానికి సిబ్బంది నిరాకరించడం, సిటీ స్కాన్ సిబ్బంది లేకపోవడం, ఎమ్మెల్యే కలగజేసుకుంటే గాని ఆసుపత్రి సిబ్బంది స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు. సోషల్ మీడియాలో ఆసుపత్రి సిబ్బంది వైఖరిపై విమర్శలు వెల్లువెత్తుతున్నా ఏమాత్రం పట్టించుకోని జీజీహెచ్ సూపరింటెండ్ శనివారం తన కార్యాలయాన్ని పుట్టినరోజు వేడుకలకు వేదికగా మార్చుకోవడం, వైద్యులు, సిబ్బంది సైతం పేషెంట్లను వదిలి శుభాకాంక్షలు చెప్పడానికి పోటీలు పడడం సరికాదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలకు చికిత్స సంగతి అటుంచి, కనీసం ప్రవేశం దొరకడం లేదని ఆరోపించారు. కనీసం స్ట్రెచర్లు అందుబాటులో లేవని, సిటీ స్కాన్ ఆపరేటర్లు సరిపడా లేకపోవడం, ఎమ్మారై యంత్రం లేకపోవడం వల్ల పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మల, మూత్రశాలలు అత్యంత దుర్గంధ పూరితమయ్యాయన్నారు. పేషెంట్లకు నాసిరకం భోజనం పెడుతున్నారన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రిలో నిధుల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘనలపై అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వీటిపై సమగ్ర దర్యాప్తు జరపాలని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిపై జిల్లా ప్రజా ప్రతినిధులు సీరియస్‌గా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నగర నాయకులు వి.గోదావరి, కే.సంధ్యారాణి, కే.గణేష్, ఎం.సాయిబాబా, నర్సక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బాధ్యతరహితంగా ఉన్న సిబ్బంది, డాక్టర్లపై చర్య తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు సారా సురేష్, మండల కార్యదర్శి బి.అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 11న జిల్లా కేంద్ర ఆస్పత్రికి విద్యా నాయక్ అనే వ్యక్తి జబ్బుతో బాధపడుతున్న తన భార్య లక్ష్మి ని తీసుకువస్తే, ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. కనీసం స్ట్రెచర్ కూడా ఉపయోగించకుండా నిర్లక్ష్యంగా సిబ్బంది వ్యవహరించడం సరికాదన్నారు. పేషెంట్ లక్ష్మిని భర్త విద్యనాయక్ భుజంపై వేసుకొని డాక్టర్ వద్దకు వెళ్తే కనీసం ప్రాథమిక చికిత్స కూడా చేయకుండా, సిటీ స్కానింగ్ చేయించుకొని రండి అని చెప్పి పంపించారన్నారు. సిటీ స్కానింగ్ వద్ద గంటల తరబడి నిలబెట్టి అది పనిచేయడం లేదని బయటకు వెళ్లి చేయించుకోండి అని చెప్పారన్నారు. ఆ సమయంలో ఆస్పత్రి సిబ్బంది ఆస్పత్రి సూపరింటెండెంట్ పుట్టినరోజు వేడుకలు చేయడం కోసం అందరూ ఆపనిలో ఉండడమేనని అన్నారు. పేషెంట్లను పట్టించుకోకుండా బాధ్యతరహితంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, శుభ్రత పాటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వారిని ప్రైవేట్ ఆస్పత్రులకు పంపించే డాక్టర్లు, సిబ్బందిపై చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఊట్నూరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

చైన్ స్నాచింగ్ కేసులో నిందితుల అరెస్టు

- అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జె.వెంకటేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్‌రెడ్డి

పట్టణంలో ఇటీవల జరిగిన వరుస చైన్ స్నాచింగ్ కేసుల్లో నిందితులను అరెస్టు చేసినట్టు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జె. వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పట్టణంలోని జమ్మన్ జెట్టి గల్లీకి చెందిన బట్టు బాలరాజ్ జల్సా లకు అలవాటుపడ్డాడు. సులభంగా డబ్బులు సంపాదించాలని మైనర్ అబ్బాయితో కలిసి ఆయన జిస్ట్రేషన్ కానీ హెూండా యాక్టివా స్కూటీపై తిరుగుతూ చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నాడు. గత సంవత్సరం డిసెంబర్ 28 రాత్రిపూట పట్టణంలోని విశాఖ కాలనీ, రాజారాం నగర్ కాలనీ, ఈనెల 7న మామిడిపల్లిలో ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న మహిళల మెడలో నుండి బంగారు పుస్తెలతాడు తెంపుకెళ్లాడు. నూనె గంగాధర్, హరిచంద్ర ప్రసాద్ లకు అమ్మినట్టు తెలిపారు. వాహన తనిఖీలలో భాగంగా శనివారం సాయంత్రం పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర నేరస్తులను పట్టుకున్నట్లు తెలిపారు. వీరి వద్దనుండి 7 తులాల బంగారం, హెూండా యాక్టివా స్కూటీ స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సైలు మహేష్, గోవింద్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, ఐడి పార్టీ కానిస్టేబుల్ లకు ఏసీబీ అభినందించి రివార్డులను ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులకు సత్కారం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులను సన్మానించిన పలువురు

మండలంలోని చౌట్‌పల్లిలో ఆదివారం యువజన దినోత్సవం సందర్భంగా ఇటీవల తెలంగాణ ప్రభుత్వంలో ఉద్యోగాలు సాధించిన గ్రామానికి చెందిన పలువురు యువకులను సన్మానించారు. స్థానిక ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ ఆఫ్ చౌట్ పల్లి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఉద్యోగాలకు ఎంపికైన గ్రామానికి చెందిన 12 మంది యువకులను శాలువాలు కప్పి సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరింతగా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. అనంతరం యువజన దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలు విభాగాల్లో పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ మెంబర్స్ సంజీవ్, దామోదర్ గౌడ్, శంకర్ గౌడ్, రాజేశ్వర్, నరసయ్య, జ్ఞానేశ్వర్, రమేష్, రాకేష్ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, స్థానిక సింగిల్ విండో చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డి, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుల కిషన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ, కార్మిక ఉద్యమాలు నిర్మించినప్పుడే

శావులం సాయిలుకు నిజమైన నివాళి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



రైతాంగ, కార్మిక ఉద్యమాలను నిర్మించినప్పుడే శావులం సాయిలుకు నిజమైన నివాళులని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కమిటీ ఆధ్వర్యంలో శావులం సాయిలు 29వ వర్ధంతి సందర్భంగా నగరంలోని కోట గల్లి నీలం రామచంద్రయ్య భవన్‌లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కామ్రేడ్ శావులం సాయిలు రైతు కూలీలను ఐక్యం చేసి రైతు కూలీరేట్ల పెంపుకోసం అనేక ఉద్యమాలను చేశారని అన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూముల పోరాటంలో, నిజాం సాగర్ నీటి కోసం జరిగే పోరాటంలో ముందున్నారని తెలిపారు. రైతు కూలీల రాజ్యం పేదల రాజ్యం కావాలని కోరుకున్నాడని, 1996లో అతివాద పీపుల్స్ వార్ అతీ కిరాతకంగా శావులం సాయిలును చంపివేశారని, ఆయన చనిపోయిన ఆయన ఆశయాలు ఇంకా సజీవంగానే ఉన్నాయని అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఈ దేశ వనరులను ఆశ్రిత పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని, ఆయన పోరాట స్ఫూర్తి తో రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా,నగర నాయకులు శివకుమార్, పిడి ఎస్యూ నాయకులు జన్నారపు రాజేశ్వర్,దేవిక, న్యూడెమోక్రసీ నాయకులు రమేష్,రాజు,శంకర్,సాయిలు, గణేష్, మీరాయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : కామ్రేడ్ శావులం సాయిలన్న స్ఫూర్తితో విప్లవోద్యమాలను నిర్మిద్దామని, ప్రజాపంథా మార్గమే అజేయం అని పోరాడిన కమ్యూనిస్ట్ యోధుడు శావులం సాయిలు అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటరియట్ ుసభ్యులు ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో శావులం. సాయిలు 29వ, వర్ధంతి సభను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవితాంతం విప్లవోద్య నిర్మాణం కోసమే కృషి చేశారని అన్నారు. నిమాబాద్ జిల్లాలో రైతాంగ పోరాటాలను నిర్మించిన కమ్యూనిస్టు యోధులు అన్నారు. ప్రజాపంథా పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా అంకితభావంతో పని చేశారన్నారు. పెత్తందారుల దాడులను, పోలీసు నిర్బంధాలను విరోచితంగా నిలబడి ఎదుర్కొన్న ధైర్యశాలి అని అన్నారు. బలమైన విప్లవోద్యమం నిర్మించడమే ఆయన నివాళి అర్పించడం అని అన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవారం, ఏఐపికేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, రామకృష్ణ, మాస్ లైన్ జిల్లా డివిజన్, మండల నాయకులు గంగాధర్, కిషన్, రాజేశ్వర్, కిషన్, దామోదర్, నాగయ్య రాము, అనిల్, రవి, ప్రసాద్, అనిస్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టియుల విలీన సభను జయప్రదం చేయండి



పోస్టర్లను ఆవిష్కరించిన పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బావసారూప్యత కలిగిన రెండు విప్లవ కార్మిక సంఘాలైన ఐఎఫ్‌టియులు ఈనెల 18న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విలీనం కానున్నాయని, ఈ క్రమంలో ఐక్యత సభ నిర్వహిస్తున్నామని, పెద్ద ఎత్తున కార్మిక వర్గం హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈసందర్భంగా ఆదివారం నగరంలోని సంఘ కార్యాలయంలో విలీన సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు బి భూమన్న, సూర్య శివాజీ మాట్లాడుతూ.. 1978లో గౌహతిలో ఐఎఫ్‌టియు ఉన్నతమైన రాజకీయ లక్ష్యంతో విశాల కార్మిక క్షేత్రంలో ఆవిర్భవించిందని తెలిపారు. నాటి నుండి కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై సమశీల పోరాటాలు నిర్వహించిందని అన్నారు. శాశ్వత పనుల్లోనూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ తాత్కాలిక కార్మికులను వినియోగిస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని, కనీస చట్టబద్ధ హక్కులను నిరాకరిస్తున్నారని, దీనితో పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతుందని అన్నారు. రాష్ట్రంలో. బీడీ. ఆటో, మోటార్,హమాలీ కార్మికులు లక్షలాది మంది ఉన్నారని వీరికి సమగ్రమైన చట్టబద్ధ హక్కులు కల్పించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు. అనురాధ, సుప్రియ, మోహన్, రాజు, నర్సింగరావు, పోశెట్టి, శంకర్, సుధాకర్, బాలయ్య పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి పదవ తరగతి చదువుకున్న 2002-03 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి స్థానిక పద్మశాలి విజయ సంఘం ఫంక్షన్ హాల్ వేదికయ్యింది. రెండు దశాబ్దాల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, తోటి మిత్రులను ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ, క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులు రుక్మయ్య విశ్వనాథ్, రాజేశ్వర్, ప్రవీణ్ లను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులంతా ఒకచోట కలవడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను తాము మర్చిపోయిన, తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పార్శపు జైపాల్ రెడ్డి, యామ శ్రీనివాస్, వంగరి రవి, సత్య కిషోర్, గణేష్, సాగర్, నరేష్, గోపిడి మహేష్, తిరుపతి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
సోమవారం | జనవరి 13, 2025 | www.navatelangana.com

అన్ని దానాల్లో రక్తదానం గొప్పది

- బండారి సంజీవ్

నవతెలంగాణ-తాడ్వాయి

అన్ని దానాల్లో కన్నా రక్తదానం అత్యంత గొప్పదని మాజీ సర్పంచ్ బండారి సంజీవ్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లాడాతూ.. రక్తదాతలుగా రావడం అత్యంత గొప్పదని ఇతరులను కాపడిన వారిని యువత మునుముందు కూడా తన రక్తాన్ని ఇతరులకు అందించడానికి ముందుకు రావాలని సూచించారు. ఈ శిబిరంలో 22 మంది రక్తదానం చేశారని తెలిపారు. స్థానిక ఉపాధ్యాయులు రామగోనోళ్ళ రాజాగౌడ్, దాతలకు భగవద్గీతలు బహుకరించారని ఈ శిబిరం యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించినట్టు నాయకులు గొల్ల నవీన్ ముదాం దత్త్రాత్రేయలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ముదాం నరసింహులు, ఉపాధ్యాయులు రాము, దాతలు, అరవింద్‌రెడ్డి, శ్రీకాంత్, వివిధ సంఘాల యువకులు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

నవతెలంగాణ-తాడ్వాయి



సమన్వయ కృషితో పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు దేమీకలాన్, దేవాయిపల్లి గ్రామాల్లో గడపగడపకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి కార్యకర్తలు ఆదివారం వివరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా రానున్నట్టు తెలిపారు. కార్యకర్తలు పూర్తిస్థాయిలో పనిచేసి వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లోతమ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



గాంధారి: ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నయకులు



నాగిరెడ్డిపేటలో...



లింగంపేటలో...

పథకాలు అందుతున్నాయా..?

కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది..?

- గడపగడపకు కాంగ్రెస్..
- పథకాల అమలు పట్ల ప్రజలు

హర్షం వ్యక్తమవుతున్నట్టు నాయకుల వెల్లడి

నవతెలంగాణ-విలేకరులబృందం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా..? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది అంటూ కాంగ్రెస్ నాయకులు ఆరా తీశారు. గడపగడపకు కాంగ్రెస్‌లో భాగంగా గ్రామాల్లో పర్యటించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తుందని.. సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు తెలుపుతున్నట్టు నాయకులు తెలిపారు.

గాంధారి : గాంధారి మండలంలోని పర్మల్ల తండా గ్రామ పంచాయితీలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, కొత్త రేషన్ కార్డులు, గృహ విద్యుత్, పెన్షన్‌లు, ఇందిరమ్మ ఇంటి సర్వే జనవరి 26 నుండి రైతు భరోసా ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, పని తీరు గురించి సానుకూల స్పందన వస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో గాంధారి కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మాజీ మండల అధ్యక్షులు సంగని బాలయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మదర్, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ నాయక్, మాజీ సర్పంచులు సంగారావు, కమ్మరి భాస్కర్, మాలోత్ లాడికి బాయి, దేవసోత్ లక్ష్మి, గ్రామ అధ్యక్షులు శంకర్రావు, రవి, యూత్ అధ్యక్షులు సంతోష్, సభ్యులు రామ్ సింగ్, గణేష్, రాజు, గణేష్ ,బాబు, దేవి సింగ్ , కేశ్య నాయక్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ...

నాగిరెడ్డిపేట్ : నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఆదివారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సాయ గౌడ్ తో పాటు, మండల కోఆర్డినేటర్ సభ్యులు నరసింహ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీ పథకాల గురించి ఇంటింటికి తిరిగి వివరించారు. నాగిరెడ్డిపేట మండలానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. వారి వెంట నాగిరెడ్డిపేట్ గ్రామ మైనార్టీ అధ్యక్షులు షకీల్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

గాంధారి : గాంధారి మండల కేంద్రంలోనీ ఇంద్రానగర్ కాలనీలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికి తిరుగుతూ వివరించారు. కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు తూర్పు రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, మండలకోఆర్డినేటర్లు తాడ్వాయి సంతోష్ , కామెల్లి బాలరాజ్, ముకుందరావు, కుమ్మరి రాములు, బీస గణేష్, సంగని బాబా, నీల రవి, గడ శంకర్, ఎంద్రాల గోపాల్ ,భాగ్య నాయక్, బషీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి

లింగంపేట్ : రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల సమన్వయ కమిటీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కార్యకర్తలకు సూచించారు. మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఆర్ గ్యారంటీలు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి ఇంటింటికి తీసుకెళ్లాలన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజలను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వచ్చినటువంటి హామీలను దశలవారీగా నెరవేరుస్తుందన్నారు. కార్యకర్తలు విభేదాలు వీడి సమన్వ యంతో పనిచేసినప్పుడే అభ్యర్థి గెలుస్తాడా అన్నారు అభ్యర్థి ని గెలిపించి ఎమ్మెల్యేకు బహుమతిగా ఇస్తామన్నారు అందు కు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ అట్టెం శీను మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోల్ సింగ్ గోపాల్ కృష్ణ గౌడ్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

టీడీపీకి త్వరలోనే పూర్వవైభవం తెస్తాం

- ఆ పార్టీలో చేరిన కమ్మరిరాజు

నవతెలంగాణ-తాడ్వాయి

టీడీపీకి త్వరలోనే పూర్వవైభవం రానున్నట్టు ఆ పార్టీ నాయకులు తెలిపారు. దేమీకలాన్‌కు చెందిన కమ్మరిరాజు చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గత 29 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో పనిచేశానని వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కూడా పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని అన్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పైడి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతిలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ కండువా వేసుకున్నట్లు తెలిపారు. తాను తెలుగుదేశం పార్టీ కింద నియోజకవర్గంలో పనిచేస్తానని తెలిపారు.

క్రికెట్‌టోర్నమెంట్‌కు ఆర్థిక సహాయం



క్రికెట్ టోర్నమెంట్‌కు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేట గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌కు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నా రెడ్డి శ్రీనివాసరెడ్డి రూ 3000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గీ రెడ్డి మహేందర్ రెడ్డి, వీడీసీ అధ్యక్షులు సాయిలు, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ గాండ్ల, బండి శ్రీకాంత్, బండి తిరుపతి, బండి పోచయ్య చిన్న బాబు రెడ్డి, యువజన సంఘం సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం సీసీ రోడ్డు పను ప్రారంభించినట్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర నార గౌడ్ తెలిపారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశాను సారం మండలంలోని కోర్పోల్ గ్రామంలో 5 ఐదు లక్షల రూపాయలు లింగంపేట్ మండల కేంద్రంలోని మత్తడి పోచమ్మ సరస్వతి నగర్ కాలనీలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనలు ప్రారంభించినట్టు తెలిపారు. మండల కేంద్రంలో పలు కాలనీలో సిసి రోడ్ల లేక వర్షాకాలం వస్తే బురదమయంగా మారడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, మండల సమన్వయకర్త వంజరి ఎల్లమయ్య, రఫిక్, మాజీ ఎంపీటీసీ ఏదుల్, మండల కాంగ్రెస్ నాయకులు అశోక్ కౌడా రవి తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన వ్యక్తికి సన్మానం



డాక్టర్ సురేందర్‌ను సన్మానించిన పలువురు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని లొంకతండాకు చెందిన డాక్టర్ సురేందర్‌ను ఆదివారం మండలంలోని పలువురు సన్మానించారు. ప్రకృతి వైపరీత్యం సంభవించే సమయంలో పశు పక్షుల జీవన విధానంపై దీర్ఘకాలంగా పరిశోధన చేసిన లొంకతండాకు చెందిన డాక్టర్ సురేందర్‌కి హైదరాబాద్ లోని ఎన్జీరంగా విశ్వవిద్యాలయం ఇటీవల డాక్టరేట్ ప్రదానం చేసింది. మారుమూల గిరి ప్రాంతంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి ఎదిగిన ఆయన కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేందర్ మాట్లాడుతూ స్థానిక వనరులను ఉపాయోగించు కొని ఉన్నత స్థాయికి ఏదిగి దేశానికి మంచి పేరు తీసుకురావాలని యువకుతకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్, మైనారిటీ యూత్ అధ్యక్షుడు సల్మాన్ స్థానికులు బాలకృష్ణ, దశరథ్,సుభాష్,జైత్రం,దేవి, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-జుక్కల్



దుప్పట్లు అందజేసిన పలువురు

ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల ఐఆర్‌సిఎస్ శాఖ పేదలకు ఉచిత దుప్పట్లను ఆదివారం పంపిణీ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా ఐఆర్‌సిఎస్ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షులు డోంగ్లే ఉమాకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల సొసైటీ చైర్మన్ శివానంద్, శివకుమార్, ప్రశాంత్ పటేల్, రామచందర్, బాలు, మొగులాజి, కృష్ణమోహన్, ఐఆర్సిఎస్ మండల శాఖ కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-లింగంపేట్

తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు ప్రతి యుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అధిక శాతం మైనార్టీలు ఉన్నారని, రానున్న ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే గెలిపించడానికి కృషి చేస్తామని విన్నవించారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలతో మమేకమై పార్టీ స్థానిక సంస్థల్లో ఘనవిజయం సాధించాలని దీనికై ప్రతి కార్యకర్త నాయకులు కృషి చేసే విధంగా బాధ్యతగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు.

శబరిమలలో అన్నదానం

- పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

నవతెలంగాణ-మద్నూర్

కేరళ రాష్ట్రంలోని శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు. శనివారం భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే భోజనం చేయడానికి వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే అన్నం, పప్పు వడ్డించారు. జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్, బిచ్కుంద మండలాలకు చెందిన అయ్యప్ప స్వాముల సహాయ సహకారాలతో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. జుక్కల్ నియోజకవర్గానికి చెందిన వారు ఇక్కడ భక్తులకు కడుపునిండా భోజనం పెట్టడం చాలా ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఆకలితో అలమటించే భక్తులకు ఉచితంగా అన్నదానం చేయడం అందులో కేరళ రాష్ట్రంలో చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. భాగ్యనగర్ అయ్యప్ప సేవాసమితి వారు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేతో పాటు నాయకులు సాయి పటేల్, కొండ గంగాధర్, తైదల్ రవి, పీఏ మురళీ మనోహర్, కిషోర్ ఉన్నారు.



అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఆయా గ్రామాల్లో పలు రకాల వ్యాధుల బారిన పడి చికిత్స పొంది వచ్చిన కుటుంబాలను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదివారం పరామర్శించినట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి తెలిపారు. నందివాడకు చెందిన గడిల కృష్ణ అనారోగ్య కారణంగా హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగ్రామంలో ఇంటి వద్దకు వెళ్లి క్షేమ సమాచారాలు తెలుసుకొని, ఎర్రపాడు, దేవయిపల్లి, గ్రామాల్లో సైతం బాధిత కుటుంబాలను పరామర్శించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ బండారు సంజీవ్, పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ చారి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు మమత, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్ పల్లి, జంగంపల్లి, పెద్ద మల్లారెడ్డి, భిక్కనూరు పట్టణ కేంద్రంలో రాజకీయ పార్టీ నాయకులు, ఏబీవీపీ, స్వచ్చంద సేవా సంస్థల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామేశ్వర్ పల్లి గ్రామంలో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు సంజయ్, ఆయా పార్టీల నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు స్వామి వివేకానంద చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, వీడీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండల కేంద్రంలో ఆదివారం వివేకానంద జయంతిని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

పెద్దకోడప్‌గల్ : మండల కేంద్రంలో యువకుల ఆధ్వర్యం లో స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకనంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నరుడే నారాయణుడని మానవసేవే మాధవ సేవయని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తియని కొనియాడారు. యువశక్తి అనునది అణు శక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని, నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచం గుర్తించేలా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్,ప్రేమ్ సింగ్,పండరి, క్రాంతి కిరణ్, ప్రణయ్ రెడ్డి,నరేష్, భగత్ సింగ్, జనార్దన్ రెడ్డి, నవీన్ గౌడ్, సోయల్, హిం రోజ్, దేవి సింగ్, తదితరులు పాల్గొన్నారు.



భిక్కనూర్: వివేక నంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పలువురు



సదాశివనగర్‌లో...

వివేకానంద విగ్రహం ఆవిష్కరణ

సదాశివనగర్ : మండలంలోని లింగంపల్లి గ్రామంలో వివేకానంద జయంతి సందర్భంగా నూతన విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఛత్రపతి శివాజీ యువసేన అఖండ భారత ప్రధాన కార్యదర్శి యోగేష్ ప్రభూజీ, మహంత్ కన్నైరాజ్, గుడిమెట్ స్వామీజీ, లింగంపల్లి వివేకానంద యూత్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.

లింగంపేట్ : స్వామి వివేకానంద జయంతిని పునస్కరించుకొని భారతీయ జనతా పార్టీ లింగంపేట్ మండల కమిటీ ఆధ్వర్యంలో లింగంపేట్ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గరిడే రవీందర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సాని దత్తు రాములు, ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు నర్సింలు, లింగంపేట్ మండల ప్రధాన కార్యదర్శిలు రామచందర్, నవీన్ ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు నంద్యాల ఉదేశ్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి : స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువ జన దినోత్సవం) సందర్భంగా బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యా లయం ముందు ఉన్న వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి వివేకానంద భారత దేశాన్ని జాగ్రుతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండు లలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేశారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు భరత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, కౌన్సిలర్ నరేందర్, నాయకులు సంతోష్‌రెడ్డి, వేణు, రాజు, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో..

కామారెడ్డి (బిబిపేట్) : బిబిపేట్ మండలంలోని జనగామ గ్రామంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద యువతే దేశ భవిష్యత్తుకు పునాది అని అలాంటి యువత సన్మార్గంలో నడవాలని సూచించారన్నారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి ప్రతినిధులు దీపక్, ప్రదీప్, శేఖర్, రఘు, దీక్షిత్, కార్తీక్, సోను, గ్రామ పెద్దలు కిషన్‌రావు, లింగం, బాబు, రాజు, శ్రీనివాస్‌గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కామారెడ్డి : రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా యువజనుల శాఖా, కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, కామారెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద గల స్వామి వివేకానంద జన్మదినాన్ని, జాతీయ యువజనుల దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో



కామారెడ్డి (బిబిపేట్)లో...

ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువతి, యువకులు, విద్యార్థులు, జిల్లా యువజన క్రీడల అధికారి, కే.యస్ జగన్నాథన్, సిబ్బంది ఆర్కె కళాశాల కరస్పాండెంట్, జైపాల్ రెడ్డి, అథ్లెటిక్స్ కియోస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : వివేకానంద స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని బిజెపి పార్టీ క్రియాశీల కార్యకర్త కంచిన్వార్ యాదవ్ రావు తెలిపారు మద్నూర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వివేకానంద స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. వివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణ పటేల్, తెప్ప తుకారం, అజయ్ తమ్మివార్, నాగేష్, రాజు, రాజకుమార్, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

తాడ్వాయి : సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది వివేకనందేనని మాజీ సర్పంచ్ బండారి సంజీవ్ అన్నారు. వివేకానంద జన్మదినోత్సవ సందర్భంగా యువజన దినోత్సవంలో 2కె రన్ ప్రారంభోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత గుండెల్లో స్ఫూర్తి నింపుతూ దేశ ఔన్నత్యాన్ని సనాతన ధర్మ వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది స్వామి వివేకనందేనని గుర్తు చేశారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల నుంచి ఉదయం 6.30 నిమిషాలకు టు కె రన్ ప్రారంభించినట్టు యువ ఫౌండేషన్ నాయకులు గొల్ల నవీన్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ముదాం నరసింహులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అంబీర్ శ్యామ్ రావు, స్థానిక ఉపాధ్యాయులు రామ గోనోల రాజాగౌడ్, ఏఎస్ ఐ కొండల్ రెడ్డి, నేతాజీ యూత్ అధ్యక్షులు పంబల సతీష్, డాక్టర్ రవికుమార్, అడప సంతోష్, కే.రంజిత్, ఆయా యువజన సంఘాల యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-ముప్కాల్



మండల కేంద్రానికి చెందిన వినయ్-నివేదిత (ముప్కాల్) దంపతుల బిడ్డ 'రెండు నెలల' పాప ప్రాణాపాయ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం నర్సారెడ్డి ఆదివారం తనవంతు సాయంగా రూ.5వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు బద్దం నర్సారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గోపి రాము, మహేంధర్, సాయిలు, షబ్బీర్, మాజిత్ తదితరులు ఉన్నారు..

ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం

నవతెలంగాణ-డిచ్‌పల్లి



నిజామాబాద్ జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు డిచ్ పల్లి మండల కేంద్రంలోని కేపి దాబా వద్ద బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు, మాజీ రేడ్ కో రాష్ట్ర చైర్మన్ ఎస్ఎ ఆలీం, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శక్కరికొండ కృష్ణ, సీనియర్ నాయకులు అనిల్ రావు, తెలంగాణా శంకర్ ఉన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ లక్ష్మి నారాయణ మందిర ఆవరణలో క్షత్రియ సమాజ్ , యువజన సమాజ్ ఆధ్వర్యంలో క్షత్రియ యువతులకు, మహిళలకు చిన్నారులకు ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో దాదాపు 125 మంది మహిళలు, బాలికలు పాల్గొని ముగ్గులు వేశారు. ప్రథమ బహుమతి 3వేలు బోబిడే శివాని, రెండవ బహుమతి సాత్ పూతే రూప, 2వేలు, మూడవ బహుమతి ఘటడి హాసిని వెయ్యి సమాజ్ తరపున అందచేశారు. కన్సోలేషన్ బహుమతులను సమాజ్ తరపున ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అందజేశారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు సమాజ్ అధ్యక్షులు బచ్చెవాల్ రెడ్డి ప్రకాష్, కార్యదర్శి బారాడ్ గంగా మోహన్, అతిథులుగా విచ్చేసిన క్షత్రియ ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి పడాల్ గణేష్, క్షత్రియ సమాజ్ రాష్ట్ర మహిళా మండలి సభ్యురాలు, మున్సిపల్ కౌన్సిలర్ సంగీత ఖాందేష్, సర్వ సమాజ్ కార్యదర్శి కర్తన్ దినేష్ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ ఉపాధ్యక్షులు గటడి కిషన్, యువజన సమాజ్ అధ్యక్షులు సాత్ పూతే సంతోష్, కార్యదర్శి దుమాని నీరజ్, సమాజ్ కార్యవర్గ సభ్యులు సుకేష్ సెత్ వర్మ, డీకే శ్రీహరి, ఎస్‌జి శ్రీకాంత్, విశ్వనాథ్ శ్రీను రాజేష్, బాలాజీ, గుజరాతి విద్యాసాగర్, మహిళా పంచ్ కమిటీ చైర్మన్ సభ్యులు డీజే సులోచన, బోచ్కర్ వీణ, ఎస్ఎస్‌కె యువజన సమాజ్ ఉపాధ్యక్షులు బచ్చేవల్ రెడ్డి శ్రీకాంత్, కోశాధికారి కర్తన్ విశాల్, యువజన సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న క్షత్రియ సమాజ్ సభ్యులు

మామిడిపల్లి క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో.

పట్టణంలోని మామిడిపల్లి క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ నాయకులు జెంటిల్ కిడ్స్ ప్రకాష్, అల్జాపూర్ గంగా మోహన్ పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ టీమ్ ఎన్నిక



హాండ్‌బాల్ సెలక్షన్స్‌కు హాజరైన టీం

నవతెలంగాణ-మాక్లూర్

ఆలూరు మండలంలోని కల్లెడ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోల నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ సెలక్షన్స్ ఆదివారం నిర్వహించినట్లు హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ తెలిపారు. ఈఎంపిక ప్రక్రియలో ఉమ్మడి జిల్లాల నుండి దాదాపుగా 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, ఇందులో ప్రతిభ కనబరిచిన 16 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఎంపికైనా క్రీడాకారులు ఈ నెల 18, 19, 20 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే 46 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఇందులో నిజామబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, ఎన్ఐఎస్ కోచ్ ఎండి జావిద్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్, సుమన్, కిషోర్, సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు రాహుల్, సాయిలు పాల్గొన్నారు.

వడ్డెర వృత్తిదారులను ఆదుకోవాలి

- వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఇడగొట్టి సాయిలు
- ఒడ్డె ఓబన్న 218 వ జయంతి



ఓబన్న జయంతిలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని రాంచంద్రపల్లి గ్రామంలోని వడ్డెర కాలనీలో ఓడ్డె ఒబన్న 218వ జయంతి ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఇడగొట్టి సాయిలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని, జిల్లాలో రిజిస్ట్రేషన్ సొసైటీలకు రుణాలు ఇవ్వాలని, వడ్డెర ఫెడరేషన్‌కు రూ. 5 వేల కోట్లు కేటాయించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో వడ్డెర వృత్తిదారులకు ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని, రేషన్ కార్డులు ఇచ్చి ప్రతి వడ్డెర వృత్తిదారులకు 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని, వడ్డెరలకు గుట్టలపైన హక్కు కల్పించాలని, ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి రూ. 10లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు ముధంగుల రమేష్, ముదంగుల రవి, గ్రామ కమిటీ సభ్యులు రమేష్. గంగాధర్, నరెష్, ఇ.నవిన్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా అపర్ణ శ్రీనివాస్ రావు పాటిల్ నియామకం

- నియామకానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-కంఠేశ్వర్



నియామకపత్రం అందుకుంటున్న అపర్ణ పాటిల్

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నాయక్ వాడి అపర్ణ శ్రీనివాస్ రావు పాటిల్ ను నియమించారు. తనపై నమ్మకంతో తన నియామకానికి కృషిచేసిన టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, నిజామాబాద్ , జగిత్యాల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్, నుడా చైర్మన్ కేశవేణు, జిల్లా ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాలను సక్రమంగా నిర్వర్తిస్తానని, జిల్లాలో మహిళా కాంగ్రెస్ ని పటిష్టపరిచే విధంగా కృషి చేస్తానని అన్నారు.

పండిత పరిషత్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఘనపురం దేవేందర్

నవతెలంగాణ-కంఠేశ్వర్



రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన జడ్పిహెచ్ఎస్ సారంగపూర్ తెలుగు ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి ఘనపురం దేవేందర్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ హిందీ ప్రచార సభ సమావేశ మందిరంలో జరిగిన సంఘం రాష్ట్రసర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. సహ అధ్యక్షుడిగా ఎన్నికైన ఘనపురం దేవేందర్‌ను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ అధ్యక్షుడు ఎండి అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి కాంతి కృష్ణ, కోశాధికారి భిక్షపతి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఎండి జమీలుల్ల, ప్రధాన కార్యదర్శి కె.వి.రమణాచారి, వివిధ జిల్లాల సంఘ అధ్యక్షులు అభినందించారు. చిరకాల వాంఛ అయిన పండితుల అప్‌గ్రేడేషన్ ప్రమోషన్లు సాధించిన తమ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ సంఘం ద్వారా తెలుగు హిందీ ఉర్దూ పండితుల శ్రేయస్సుకు హక్కుల సాధనకు కృషి చేస్తానని ఆయన అన్నారు.

సామాజిక సేవకునికి సన్మానం



నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని ఇటీవలే జాతీయస్థాయిలో భారత సేవ రత్న పురస్కారం అందుకున్న పట్వారీ తులసి కుమార్ ను రోటరీ అధ్యక్షులు రజనీష్ కీరాడ్ వ కమిటీ సభ్యులు సన్మానం చేసి జ్ఞాపికను అందజేసినారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు మాట్లాడుతూ పట్వారీ తులసి కుమార్ సేవలు నేటి యువతరానికి స్ఫూర్తి దాయకం అని ప్రతి ఒక్కరూ వీరి సేవలు ఆచరణ లో చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాస ఆనంద్, కోశాధికారి శశిధర్, రోటరీ మాజీ అధ్యక్షులు పుష్పకరావు సభ్యులు రాజన్న ,వినాయక్, బాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీడీవో

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో త్వరలో నిర్వహించే గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని ఎంపీడీవో చింం రాజ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక బృందాల ద్వారా పరిశీలన అనంతరం నిర్వహించే గ్రామసభల ద్వారా ఆమోదం పొందేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామసభల ఆమోదం పొందిన తర్వాత సంబంధిత పోర్టల్ లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రూ.12వేలు అందించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. గ్రామ సభల్లో ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు పాల్గొనేలా పంచాయతీ కార్యదర్శులు చొరవ చూపాలన్నారు. పథకాలలో అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.

మండల యాదవ సంఘం కమిటీ ఎన్నిక



సన్మానిస్తున్న సంఘ సభ్యులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని బోర్గం(కె) గ్రామంలో గల ఎల్ఎంజి గార్డెన్ పంక్షన్ హాల్‌లో మండల యాదవ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల యాదవ సంఘం అధ్యక్షులుగా కే. సంజీవ్, గౌరవ అధ్యక్షులుగా మెడీద గంగాధర్‌ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బిల్లి రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా ఉరడి మల్లేష్ ముత్యంపల్లి, మామిడిపల్లి, సలహాదారులుగా గోపురి ఒడ్డెన్న, నర్సయ్య, కోశాధికారిగా అర్జి నగేష్‌ను ఎన్నుకున్నారు. మండల యువ అధ్యక్షులుగా ఇదులాయి సుమన్, ప్రధాన కార్యదర్శిగా మముల్ల రవిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేయించండి

మధు యాష్కీకు రైతుల విన్నపం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కొందరు రైతులకు రుణమాఫీ కాలేదని, వారందరికీ మాఫీ అయ్యే విధంగా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్ గౌడ్ దృష్టికి పలువురు రైతులు తెచ్చారు. ఆదివారం ఇందల్‌వాయి మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కి గౌడ్‌కు ఇందల్ వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ అధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ విషయం తెలుసుకున్న కొందరు రైతులు, పార్టీ నాయకులు టోల్ ప్లాజాకు చేరుకుని రైతు రుణమాఫీ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన మధుయాష్కి ఎలాంటి సందేహం అవసరం లేదని, ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరుగుతుందని వారందరికీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దయాకర్ గౌడ్, బద్దం రెడ్డి, వసంతరావు, మాజీ ఉప సర్పంచ్ బైరయ్య, గంగ నర్సయ్య, వెంగల్, జగన్, సురేందర్, తోట భూమన్న, శీలం రఘుపతి, సీతారాం నాయక్, మల్లయ్య, తదితరులు ఉన్నారు.



మధుయాష్కిని కలిసిన నాయకులు

వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో ఆదివారం బాల్కొండ ఏఎస్ఐ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు, మద్యం సేవించిన వాహన దారులపై కేసును నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్టమైన చర్యలు సుకుంటామని, వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ మల్లేష్ యాదవ్, సదానందం, రమేష్ పాల్గొన్నారు.

పడిగెలలో ధ్యాన కార్యక్రమం

నవతెలంగాణ-(వేల్పూర్) ఆర్మూర్



మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి

మండలంలోని పడిగెల గ్రామంలో ఆదివారం పిఎస్ఎస్ఎమ్ నవనాథపురం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ధ్యాన కార్యక్రమంలో మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టు ప్రధాన సలహాదారులు కే సుధీర్ రెడ్డి, తెలంగాణ జానపద భూపతి రాజు, జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, సిద్దేశ్వర పిరమిడ్ చైర్మన్ తిరుమల గంగారాం, ఆర్డీవో బావయ్య ఆర్డీవో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు బొడ్డు దయానంద్, సుఖాల లక్ష్మణ్, మామిడి లక్ష్మారెడ్డి, ఇందూరు ధ్యాన గద్దర్ డాక్టర్ అమరవాజి శ్రీనివాస్, రాగి ప్రభాకర్, పడిగెల మల్లయ్య, బాల సాయన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజ్ఞాన, విహారయాత్ర

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



విహార యాత్రకు వెళ్లిన విద్యార్థులు

మండలంలోని హాస కొత్తూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆదివారం విజ్ఞాన, విహారయాత్రకు తరలి వెళ్లారు. విజ్ఞాన విహారయాత్రలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రామప్ప, లక్నవరం, భద్రకాళీ అమ్మవారు, వేయి స్తంభాల గుడి తదితర ప్రదేశాలను విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా ప్రదేశాలకు సంబంధించిన ప్రాముఖ్యతను, విశేషాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. పలు ప్రదేశాలను సందర్శించడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు అంజద్ సుల్తాన్, పసుపుల ప్రసాద్, విద్యా వాలంటీర్లు సంధ్య, నగ్మా, సుప్రియ, సంజన, నిఖిత పాల్గొన్నారు.

బీజేపీలో గ్రూపు విభేదాలు

- మండల అధ్యక్షుని ఎన్నిక జీర్ణించుకోలేనేనని మండలంలో చర్చలు

నవతెలంగాణ-ధర్పల్లి



బీజేపీ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులై ఒకరోజు కూడా గడవక ముందే వర్గ బేధాలు బయటపడ్డట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నూతన అధ్యక్షుడికి ఆదిలోనే కష్టాలు ఎదురవు తున్నాయని గ్రామస్తులు చర్చించు కుంటున్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడిని ఆహ్వానం లేకుండానే కొందరు సీనియర్ నాయకుల మంటూ కార్యక్రమాన్ని ముగించు కున్నారు. దీంతో బీజేపీ పార్టీ మండల శాఖలో విభేదాలు ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ముందునుండే సఖ్యత లేదని లోలోపల కార్యకర్తలు అనుకున్నప్పటికి అవి బయటకు పొక్కకుండా జాగ్రత పడ్డారని తెలిసింది. కానీ నిన్నటి మండల అధ్యక్షుని ఎన్నిక కొందరు జీర్ణించుకోవడం లేదని మండలకేంద్రంలో చర్చ జరుగుతుంది. చురుకుగా ఉండి, అందరిని కలుపుకునే ధోరణి, నిర్మోహమాటంగా మాట్లాడే నూతన అధ్యక్షుడు మహిపాల్ కొందరికి కొరకరాని కొయ్యల ఉంటాడని, అందుకే ఆయన అంటే ఇష్టం లేనివారు గ్రూపులుగా విభజించి పాలించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఆదివారం జరిగిన కార్యక్రమానికి మహిపాల్‌ను ఆహ్వానించ కుండానే చేశారని తెలిసింది. ఏదేమైనప్పటికి పరిస్థితి ఇలాగే కొనసాగితే నూతన అధ్యక్షుడి పరిస్థితి నల్లేరుపై నడకే అంటున్నారు. అలా ఏమీలేదు పార్టీ నిర్ణయాలపై కొందరి అలక సహజమే అయినప్పటికీ కొద్ది రోజుల్లో సర్దుకుపోయి స్థానిక ఎన్నికల్లో ఒక్కటిగా ఉండి సత్తా చాటుతామని కొందరు నాయకులు అంటున్నారు. ఏదేమైనప్పటికి కొందరు నాయకులు చేసిన పనివల్ల నూతన అధ్యకుడు నరాజ్ ఉన్నట్లు తెలిసింది. పార్టీ పెద్దలు కలుగ చేసుకొని సమయస్ఫూర్తితో ఉండే విధంగా చక్కదిద్దాలని పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారు.

ఇసుక టిప్పర్, ట్రాక్టర్ పట్టివేత



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామ సమీపంలో అక్రమ ఇసుక టిప్పర్ ను, కొప్పర్గా నుంచి సాటాపూర్ వస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఎస్సై ఈ. సాయన్న పేర్కొన్నారు. వీటికి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో అదుపులోకి తీసుకొని తదుపరి చర్యల కోసం తహసిల్దార్‌కు అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు.

వెంకటేశ్వర ఆయయలంలో యజ్ఞం



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
జక్రాన్ పల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ధనుర్మాసం సందర్భంగా వెంకటేశ్వర మందిరంలో మంగళ స్నానం, అభిషేకం, యజ్ఞం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన చారి పంతులు, ఎక్స్ సర్పంచ్ భూమిక శేఖర్, ప్రకాష్, రమేష్, గంగ మోహన్, రాజేష్, వినోద్, భక్తులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
మండల కేంద్రంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్, మాజీ ఎంపీటీసీ నర్సారెడ్డి, మండల మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్: వివేకనంద చిత్రపటానికి నివాలులర్పించిన బాస్ అసోసియేషన్ సభ్యులు



ఎడపల్లిలో...



బాల్కొండలో...



మోపల్‌లో...

యువతకు స్ఫూర్తి వివేకానంద

- వివేకానందునికి ఘన నివాళ్లు
- 162 జయంతిలో ఆయన సేవలు కొనియాడిన పలువురు

నవతెలంగాణ-విలేకరుల బృందం


కంఠేశ్వర్ : స్వామి వివేకానంద జీవనాన్ని, సాహిత్యాన్ని నేటి యువత అధ్యయనం చేయాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్‌గౌడ్ అన్నారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్‌లో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతీ య సాంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడని తెలిపా రు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు పెండెం రాజు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్‌కుమార్ సుభేదార్, న్యాయవాదు లు ఆశా నారాయణ, పడిగెల వెంకటేష్ విఘ్నేష్, పులి జైపా ల్, అరేటి నారాయణ, రణదీశ్, సుజీత్, సంతోష్ పాల్గొన్నారు.

ఇండియన్ హెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో...
స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఇండియన్ హెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గాజులపేట్‌లోని వివేకానంద చౌరస్తాలో గల స్వామి వివేకానంద విగ్రహానికి రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపి రవీందర్, సభ్యుల అబ్బాయి లింబాద్రి గణేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. రెడ్‌క్రాస్ రక్త నిధిలో రక్తదాన శిబిరంలో 22వ సారీ బొబ్బిలి రామకృష్ణ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రక్తదానం చేశారు. అనంతరం 10 మంది రక్తదానం చేశారు. కార్యక్ర మంలో మెడికల్ ఆఫీసర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో...
లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో నగరంలోని గాజుల్ పేట్‌లో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు అబ్బాయి లింబాద్రి మాట్లాడుతూ.. స్వామి వివేకానందుడు యువతకు స్ఫూర్తి అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అదనపు కార్యదర్శి కరిపె రవీందర్, ఇందూర్ క్లబ్ కోశాధికారి పి.రాఘవేందర్, పూర్వాధ్యక్షులు ఇరుమల శివలింగం, ప్రోగ్రాం చైర్మెన్ పి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...
స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గాజుల్ పేట్‌లోని విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం నాయకులు నివాళులర్పించారు. యువతకు స్వామి వివేకానంద సూక్తులు ఎంతో అవసరమని జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ అన్నారు. వారి చూపెట్టిన మార్గంలో నడిస్తే యువత విజయాలు సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో నరాల సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు, కరిపే రవిందర్, తోట రాజశేఖర్, కోడూరు స్వామి, విజయ్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

హిందూవాహిని మండల శాఖ ఆధ్వర్యంలో..
ఎడపల్లి : హిందూవాహిని మండల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహనికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా కార్యదర్శి మీసాల రఘు, సాయి, అనిరుద్, నిశాంత్, అరుణ్, భాజపా నాయక ులు పాల్గొన్నారు.



ధర్పల్లిలో...

జలలంలో...
మండలం లోని జమలం గ్రామంలో దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లుర్పించారు. కార్యక్రమంలో యువకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మంగల్‌పాడ్ గ్రామంలో...
మండలంలోని మంగల్‌పాడ్ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశ విదేశాల్లో తెలుగు జాతి ఖ్యాతిని చాటి చెప్పిన జాతీయ నేత స్వామి వివేకానందుడని గ్రామ పెద్దలు గుర్తు చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బట్టు హనుమాన్లు, కుంట శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఆరుల వనజ నాగరాజు, చిట్యాల హనుమాన్లు, దేగామా అబ్బయ్య చిట్యాల రవితేజ, రాజేందర్, ఓం గంగాధర్‌గౌడ్, యువకులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : వివేకానంద ఆశయాల సాధనకు కృషి చేయాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దత్తాద్రిగౌడ్ అన్నారు. మండలంలోని పడకల్ గ్రామంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

బాల్కొండ : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నాగపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని గ్రామ యువకులకు క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కెకె ట్రావెల్ యజమాని అబ్దుల్ కలీం కబడ్డీ క్రీడాకారులకు టీ షర్టులను బహుకరించారు. కార్యక్రమంలో పోలేపల్లి లక్ష్మీనారాయణ, చిట్యాల శ్రీనివాస్, ఎంబరి శివ, ఎంబరి నరసయ్య, గంగసాగర్, తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ : మంచిప్ప గ్రామంలో యువజన సంఘాల ప్రతినిధులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఎస్ఐ దయల్ సింగ్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద తన ప్రవచనాలు, రచనలను ఆధునిక యువత తెలుసుకోవాలన్నారు. అనంతరం వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో వీడిసి అధ్యక్షులు వెంకటరామ్ నాయక్, మాజీ సర్పంచ్ సిద్ధార్థ, మాజీ కోఆప్షన్ మెంబర్ అజీమ్, జై భారత్ యూత్ అధ్యక్షులు సాయిరాం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూర్పు రాజేష్, మాజీ జెడ్పీటిసి కమల నరేష్, హిందు వాహిని జిల్లా ప్రచారక్ ప్రసాద్, వీడీసీ రైటర్ గుండుగుల శ్రీనివాస్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ : స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని స్థానిక రామకృష్ణ సేవ సమితి, గంగాస్థాన్ ఫేస్-2లో నిర్వహించారు. రామకృష్ణ సేవ సమితి, జిల్లా యువజన, క్రీడల కార్యాలయం సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో వక్తృత్వ, పెయింటింగ్, గ్రూప్ డిస్కషన్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి జే.ముత్తెన్న, రామకృష్ణ సేవ సమితి అధ్యక్షులు సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులు రామ్ చందర్ రావ్, సెక్రెటరి బచ్చు గోపాల్, ఫౌండర్ సెక్రెటరి తోట రాజశేకర్, డాక్టర్ రవి తేజ సైకియాట్రిస్ట్ పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో..
జక్రాన్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదివారం వివేకనంద జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. యువత వివేకానంద ఆశయాలసాధనకు కృషి చేయాలని ఎక్స్ సర్పంచ్ శేఖర్ కోరారు. కార్యక్రమంలో బైరిగంగాధర్, కొనపత్రి నవీన్, నిఖిల్, సతీష్, బాలు, శివ పాల్, శ్రీనివాస్, సాగర్, పంచాక్షరి రంజిత్, వివేకనంద యూత్ సభ్యులు పాల్గొన్నారు

సాలూరాలో..
బోధన్ : సాలూర మండలకేంద్రంలో గ్రామస్తులు స్వామి వివేకానంద జయంతిని సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ స్వామి వివేకానంద నిరాశ నిస్పృహలతో సమయం వృధా చేయకుండా కష్టపడి తన లక్ష్య సాధనకోసం కృషి చేశారని అన్నారు. నేటి యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని లక్ష్యం కోసం పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఇస్సపల్లి గ్రామంలో..
ఆర్మూర్ : స్వామి వివేకానంద 161 జయంతిని పురస్కరించుకొని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఇసాపల్లి గ్రామంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్ మాట్లాడుతూ.. త్యాగధనుల జీవిత చరిత్రలను చదివి ఎంతటి సమస్యనైనా ధైర్యంతో ఎదుర్కొనే శక్తిని మానసింగా పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పులి యుగంధర్, ఇస్సపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ ముత్యంరెడ్డి, పట్టణ కార్యదర్శి మిరియాల్కర్ కిరణ్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ఉదయ గౌడ్, గిరిజన మోర్చా పట్టణ అధ్యక్షులు పీర్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్ : ముప్కాల్ 'గ్రామపరిరక్షణ సమితి' ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో 'గ్రామపరిరక్షణ సమితి' అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, గ్రామ పెద్దలు ముస్కు నర్సయ్య, సమితి సభ్యులు పెంటు గంగాధర్, కంచు గంగాధర్, కట్ట మహేష్, శంకర్ పటేల్ (టీవీ), కందుల శంకర్, కట్ట గోపి, కుమ్మరి నరేందర్, గొర్రె గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని గ్రామ ప్రజలు, నాయకులు నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్టతను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి వివేకానందుడని అన్నారు. బలమే జీవనం బలహీనతే మరణం అని సమాజానికి చాటి చెప్పిన గొప్ప వక్త అని ఆయన్ను కొనియాడారు.

ధర్పల్లి : నేటి యువత వివేకానందుని మార్గంలో నడవాలని మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల హన్మంత్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన తన చిన్ననాటి స్నేహితులతోకలిసి ఆదివారం స్వామి వివేకా నందుని జయంతి వేడుకలను మండలకేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు చదువుల తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వివేకా నందుని విగ్రహానికి పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత దేశ సంస్కృతిని దేశ విదేశాల్లో చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఇదే పాఠశాలలో 1989-90లో 10వ తరగతి పూర్తి చేసిన తన క్లాస్మెంట్లతో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను నాటి ఉపాధ్యాయులను గుర్తు చేశారు. తమ స్నేహితుడు క్లాస్మెంట్ కీ.శే గడ్డం రమణ రెడ్డికి ఆలోచన మేరకు ఆయన ప్రోత్సాహంతో క్లాస్మెంట్ బృందంతో కలిసి తాము చదువుకున్న పాఠశాలకు ఏమైనా చేద్దామనే ఆలోచనతో 2012లో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఆనాటి నుండి ప్రతియేడు అందుబాటులో ఉన్న క్లాస్మెంట్లతో అందరం ఇక్కడే కలుసుకునే ఒక అవకాశం కలుగుతుందని తెలిపారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో సదశివ్, అశోక్, వంశీధర్, గంగమోహన్, శంకర్, రమేష్, కొట్టాల గంగారెడ్డి, మొహమ్మద్ అజ్మాత్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట్ : మండలంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వివేకానంద యూత్, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశ కీర్తిని ప్రపంచ వ్యాప్తం చేసిన మహా మేధావి వివేకానంద స్వామి అని అన్నారు. ఆయన ఆదర్శాలను యువత పునికి పుచ్చుకొని జీవితంలో ముందుకు సాగాలని అన్నారు. అప్పుడే దేశాభివృద్ధిలో సాంస్కృతిక వైభవం, మానవత విలువలతో కూడిన సాంప్రదాయం కనిపిస్తాయని అన్నారు. కార్యక్రమంలో రాజేందర్ గౌడ్, పుట్ట శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్, బాలగంగాధర్, గణేష్, రాము, బునాది ప్రవీణ్, వివేకానంద యూత్ సభ్యులు రాకేష్ సాయి తేజ పాల్గొన్నారు.



బోధన్: వివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పలువురు



ముప్కాల్: వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పలువురు



జక్రాన్‌పల్లి: బ్రాహ్మణపల్లిలో వివేకనంద విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పలువురు



ఆర్మూర్‌లో...



నిజామాబాద్ సిటీ: వివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పలువురు



ఏర్గట్లలో...



నవీపేట్‌లో...